తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
09.12.2025
Follow :



## తాగునీటికి తండ్లాట..

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ నుండి కాని మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని విద్యార్థులకు అందించాల్సింది పోయి నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్ళి తాగు నీటిని తీసుకొని రావడం జనంసాక్షి సోమవారం గమనించింది. ఇకనైనా అధికారులు స్పందించి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**– ముత్తారం (జనంసాక్షి):**

# పకడ్బందీగా పోలింగ్

**•ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలి**
**•జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) :** ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నరసింహారెడ్డి తో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో డిసెంబర్ 9న రెండవ విడత ఎన్నికల సిబ్బందికి, డిసెంబర్ 12 న మూడవ విడత ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్గించాలని, ఆ సమయంలో రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ కార్యాలయం వద్ద అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న జరిగిన మొదటి విడత పోస్టల్ బ్యాలెట్ మొత్తం సుమారు 68 వరకు వచ్చాయని తెలిపారు.ప్రతి మండల ఎంపిడిఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్లతో రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఫారం 14, ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ తో వచ్చిన సిబ్బంది వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించి, వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, పోస్టల్ బ్యాలెట్ ఇచ్చే సమయంలో బ్యాలెట్ పేపర్ వెనకాల సంతకం చేసి ఇవ్వాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ, నిబంధనల పై రిటర్నింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని లేని పక్షంలో సిబ్బంది నుంచి సరైన పద్ధతిలో పని తీసుకోవడం సాధ్యం కాదని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందురోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల మిగతా 2లో..



# ఎన్నికల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి టి వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నం అయి ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఎంపీడీఓ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన



ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండ లాలల్లో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులందరూ ఈ నెల 9 వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా, రెండవ దశలో ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి మాక్లూర్ మోపాల్ నిజామాబాద్ సిరికొండ జక్రాన్పల్లి మండలాల్లో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు ఈ నెల 10 నుండి 12వ తేదీ లోపు సంబంధిత మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.మూడవ దశ ఎన్నికలు జరగనున్న ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాలలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో డిసెంబర్ 13 నుండి 15వ తేదీ లోపు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగులు తమకు ఎన్నికల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని నిర్ణీత తేదీలోపు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

2

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో జనక్‌ప్రసాద్..

గోదావరిఖని, జనంసాక్షి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న రైజింగ్ తెలంగాణ-గ్లోబల్ సమ్మిట్-2025లో భాగంగా నిర్వహిస్తున్న ఉన్నత స్థాయి చర్చా సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్ కీలక ప్రసంగం చేశారు.ఈ సెషన్‌లో రాష్ట్ర ఎనర్జీ ట్రాన్సిషన్, ఆర్థిక విభిన్నీకరణ,కోల్ జిల్లాల పునర్నిర్మాణం, కార్మికుల సంక్షేమం, కమ్యూనిటీ రిజిలియెన్స్ వంటి ప్రధాన అంశాలపై లోతైన చర్చ చేశారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో జరిగిన ఫీల్డ్ స్టడీస్ సమయంలో ఆయన అందించిన విశ్లేషణాత్మక మార్గదర్శకత్వం,కోల్ సెక్టార్‌పై లోతైన అవగాహన,కార్మికుల సమస్యలపై అనుభవం దృష్ట్యా, ఈ సెషన్‌లో ఆయన సూచనలు వ్యూహాత్మక విలువను చేర్చాయి.ఈ గ్లోబల్ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన 150 కంటే ఎక్కువ అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి మిగతా 2లో..



## పకడ్బందీగా ఎన్నికల విధులు

**జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి**



**రాయికల్ డిసెంబర్ 8(జనంసాక్షి):** ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుం దన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనలను పక్కా గా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్టు అనుగుణంగా బ్యాలెట్ మిగతా 2లో..

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

**ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానం**

**చొప్పదండి, డిసెంబర్ 8( జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో నమ్మకంతో ఏకగ్రీవంగా సర్పంచ్ వార్డు సభ్యులను ఎందుకున్నందుకు గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజల రుణాన్ని తీర్చుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు.మండలంలోని పెద్ద కుర్మపల్లె గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మావురం సుగుణ-దామోదర్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలవగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు రోజుల్లో గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ ప్రజల ఋణం తీర్చుకునేలా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి మిగతా 2లో..





## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్**

**పెద్దపల్లి (జనంసాక్షి):** కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన 28 సంవత్సరాల యువతి శనివారం సాయంత్రం తీవ్రమైన కడుపు నొప్పి మరియు రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ అయింది రెండు రోజుల చికిత్స తర్వాత సోమవారం స్కానింగ్ చేసి అండాశయం మెలికపడింది అని గుర్తించి వెంటనే శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. ఈ శస్త్ర చికిత్స చేసిన మిగతా 2లో..



## అనుభవానికి ప్రాధాన్యమివ్వండి

### నమలి గుండుపల్లి సర్పంచ్ అభ్యర్థి వంగపల్లి మల్లేశం ఇంటింటా ప్రచారం

**వేములవాడ(జనంసాక్షి):**స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు గ్రామీణ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. వేములవాడ రూరల్ మండలం నమలిగుండు పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి వంగపల్లి మల్లేశం సోమవారం తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన తన మద్దతుదారులతో కలిసి ఇంటింటా విస్తృతంగా తిరుగుతూ ఓటర్లను పలకరించారు. గ్రామ అభివృద్ధి వేగవంతం కావాలంటే, తన 'ఫుట్‌బాల్' గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ, తాను గతంలో సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం ఉందని, ఆ అనుభవంతోనే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలనని, అందుకే మళ్లీ ఎన్నికల బరిలోకి ఉన్నానని స్పష్టం చేశారు. నమలిగుండు పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మల్లేశం గత సేవలను దృష్టిలో ఉంచుకొని, గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## చెక్కపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతా...

### సర్పంచ్ అభ్యర్థి గీసా మంజుల ఎల్లయ్య



వేములవాడ, డిసెంబర్ 8(జనంసాక్షి):వేములవాడ గ్రామీణ మండల పరిధిలోని చెక్కపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. గీస మంజుల ఎల్లయ్య సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గీసా మంజుల ఎల్లయ్య కు గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పెద్ద ఎత్తున మహిళలు, యువకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు.తన ప్రచారంలో గీస మంజుల ఎల్లయ్య బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నామని గ్రామాభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచారు.గ్రామస్తుల కష్టాలు తమకు తెలుసని, వారి ఆశయాలు నెరవేర్చేందుకు తన శక్తి మేరకు పాటుపడతామని వారు భరోసా ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం మాకు ఇవ్వండి మీ ఇంటి బిడ్డగా, మీ తోటి మేము ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాము మాకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులందరినీ మనస్ఫూర్తిగా కోరుతున్నారూ. మీ ఆశీర్వాదమే మా బలం," అని వారు విజ్ఞప్తి చేశారు.గీస మంజుల ఎల్లయ్య ప్రచారానికి లభిస్తున్న మద్దతు చూస్తుంటే,చెక్కపెల్లి గ్రామ సర్పంచ్ పీఠంపై బ్యాట్ గుర్తు ప్రభావం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారూ.



# అభివృద్ధిలో రాజీ లేదు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి :**


అర్బన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో సుమారు రూ. 130 కోట్ల నిధులు తీసుకురావడంలో తాను విజయం సాధించానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వెల్లడించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రికి నిరంతరం లేఖలు రాయడం, అసెంబ్లీలో డిమాండ్ చేయడం ద్వారా నిధులను సాధించినట్లు ఎమ్మెల్యే వివరించారు.ప్రతి డివిజన్ అభివృద్ధి కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ ప్రత్యేక నిధులు తాను డిమాండ్ చేసిన 100 కోట్ల ఎస్టిమేషన్‌లో ప్రభుత్వంభవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింతగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా కూడా అవినీతి లేకుండా నా నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే ఖర్చు పెడతాను. ప్రజలకు సేవ చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను. నియోజకవర్గంలో ఆగిపోయిన పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం సహకారంతో బొమ్మనపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

### బొమ్మనపల్లి గ్రామంలో గడపగడపకు సొల్లు రజిత శ్రీనివాస్ ప్రచారం..

చిగురుమామిడి డిసెంబర్08 (జనంసాక్షి):నిరంతరం ప్రజల్లో ఉండే తమను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే బొమ్మనపల్లి గ్రామాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సొల్లు రజిత శ్రీనివాస్ తెలిపారు.సోమవారం బొమ్మనపల్లి గ్రామంలో గడపగడపకు సర్పంచ్ అభ్యర్థి రజిత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.వార్డు సభ్యులందరినీ గెలిపించి తనకు మద్దతుగా నిలవాలని ఓటర్లను రజిత శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,కాంగ్రెస్ నాయకులు బడుకోలు దేవేందర్ రెడ్డి,తిరుపతి,కత్తుల దేవేందర్ యాదవ్,మిట్టపల్లి ఆదర్శ్,అంజిరెడ్డి, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) : పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సీనియర్ జర్నలిస్టు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రధాన ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, ముఖ్య అతిథి వడ్డేపల్లి రవీందర్ సమక్షంలో క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదా రులుగా ముస్త్యాల రవి కిషోర్, బుర్ర సంపత్ కుమా ర్, చింతకింది చంద్రమొగిలి, వడ్డేపల్లి రవీందర్, అధ్యక్షులుగా నారయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులుగా కొండ లింగమూర్తి యాదవ్, ఆకుల రమేష్ ,ఈదునూరి జయపాల్, సహాయ కార్యదర్శులుగా నాగులమల్యాల శివ కోటయ్యచారి, కొమిరిశెట్టి శ్రీనివాస్, మోదుం పల్లి సాగర్, కార్యవర్గ సభ్యులుగా అడిచెర్ల రమేష్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, తిరుమల సురేష్, సయ్యద్ నసీర్, సుంక మహేష్ ఏకగ్రవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ప్రకటించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు నారాయణదాసు అశోక్, పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ లోని సభ్యులందరి సహాయ సహకారాలతో కార్యకలాపాలను నిర్వహిస్తూ, క్లబ్‌ను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పకడ్బందీగా పోలింగ్

వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభం అవుతుందని, కౌంటింగ్ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశం గుర్తుంచుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎంపిక పూర్తయి, ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి డిపాజిట్ చేసే వరకు రిటర్న్ అధికారుల, ఎన్నికల సిబ్బంది పూర్తి బాధ్యతగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

డాక్టర్ స్రవంతి మరియు డాక్టర్ భవాని నీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి శస్త్ర చికిత్సలయిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారు కావున ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

దిద్దాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, గొల్లె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో జనక్‌ప్రసాద్..

విక్రమార్క, ఐ.టి.పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అదనంగా పలువురు మంత్రివర్గ సభ్యులు, ఉన్నతాధికారులు, పరిశ్రమల నేతలు, పరిశోధకులు, అంతర్జాతీయ నిపుణులు పాల్గొన్నారు. 'జస్ట్ ట్రాన్సిషన్' సెషన్‌లో జరిగిన చర్చలు కార్మికుల రక్షణ, స్థిరమైన పరిశ్రమాభివృద్ధి, ఆర్థిక అవకాశాల విస్తరణ,పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సమతుల్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి నెట్ జీరో లక్ష్యాలను చేరుకునేందుకు కీలక విధాన దిశను సూచించాయి.ఈ సమావేశం తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో సమన్వయం, స్థిరత్వం..భవిష్యత్–ఆధారిత వృద్ధికి కొత్త దిశను నిర్దేశించింది.


## పకడ్బందీగా ఎన్నికల విధులు

పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క "బ్యాలెట్ పత్రం" కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా నోడల్ అధికారులు కె. రాము, పి. నరేష్, ఎంపీడీఓ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాల్లో అవగాహన

### పెద్దపల్లి డిసిపి బి.రాం రెడ్డి

పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, న్యాయంగా జరగేందుకు డీసీపీ పెద్దపల్లి రామ్ రెడ్డి, ఏసీపీ పెద్దపల్లి జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి లతో కలిసి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని సున్నిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల కోడ్ అమలు, నియమ నిబంధనలు పై, ప్రతి కేంద్రంలో ప్రజలతో డీసీపీ మాట్లాడుతూ, ఎ లాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని సూచించారు. ఎన్నికల సందర్భంగా సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంపొందించడం, క్రమశిక్షణ పాటించడం, శాంతి భద్రతల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పేసీపీ పెద్దపల్లి జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.




## సర్పంచ్ గా గోగు రాజయ్య యాదవ్ ను గెలిపిస్తాం

### యాదవ సంఘం ఏకగ్రీవ తీర్మానం

పెద్దపల్లి,డిసెంబర్ 08(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామ సర్పంచిగా గోగు రాజయ్య యాదవ్ ను గెలిపిస్తాం అంటున్న గ్రామ యాదవ సంఘం సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పూర్వకాలం నుండి యాదవులకు సర్పంచ్ పదవి దక్క లేదని ఈసారైనా ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించడంతో యాదవ సంఘం ఆధ్వర్యంలో గోగు రాజయ్య ను బలపరిచి బరిలోకి దింపామని గ్రామంలోని ఇతర కులాలను కలుపుకొని ఓట్లు అభ్యర్థిస్తామని అందరం కలిసికట్టుగా గోగు రాజయ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం అంటున్నారు. సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గోగు రాజయ్య మాట్లాడుతూ ఒకసారి అవకాశం ఇవ్వాలని



గడపగడపకు తిరుగుతూ ఒకసారి ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్న అన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపిస్తే నిత్యం అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నాడు. ఏది ఏమైనా గెలుపు లక్ష్యంగా పనిచేస్తామంటున్న గ్రామ పెద్దలు. ఒకసారి యాదవులకు అవకాశం ఇస్తామంటున్నారు



# అగ్నివీరునికి ఘన సన్మానం

**కథలాపూర్, డిసెంబర్ 8(జనంసాక్షి):**
కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన ఏనుగు (పల్లె ) గంగారెడ్డి కొడుకు పల్లె సంతోష్ రెడ్డి అగ్నిపత్ లో ట్రైనింగ్ పూర్తి చేసుకొని స్వగ్రామనికి వచ్చిన సందర్భంలో సంతోష్ రెడ్డిని నాయకులు రాష్ట్ర మార్క్ చైర్మన్ లోక బాపురెడ్డి, జనం సాక్షి ఆర్సి బెజ్జంకి కరుణాకర్, రాజారెడ్డి, బద్ధం మహేందర్ రెడ్డి శేఖర్ పుంద్రా జనార్దన్ దులూరు శేఖర్ రెడ్డి మరియు పలువురు ఘనంగా సన్మానించడం జరిగింది

## వల్లకొండా సంజీవ రాజంతోనే గ్రామాభివృద్ధి

కథలాపూర్ (జనంసాక్షి):కథలాపూర్ మండలంలోని మన అంబరిపేట గ్రామ ప్రజలకు తెలియచేయినది ఏం అనగా వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బలపరిచిన అభ్యర్థి వల్లకొండ సంజీవ రాజామ్ ని భారీ మెజారిటీతో కోరుతున్నాము. ఈ ప్రజాపాలనలో రెండు సంవత్సరాల సమయంలో సుమారుగా 20 లక్షల %ఎఎ% రోడ్ కు మాల కమిటీ హాల్ కు 2 లక్షలు గౌడ కమిటీ హాల్ కు 4లక్షలు ఇచ్చాము . ఎలక్షన్ కోడ్ వలన ఆగిపోయిన నిధులు 12 లక్షలు అంగం వాడి భవన నిర్మాణకి మరియు ఎస్సి సబ్ ప్లాంట్స్ కింద 9 లక్షల నిధులు రావడం జరిగింది ఎలక్షన్ కోడ్ తర్వాత పూర్తిచేస్తాం. ఇక అంబర్పేట్ ప్రజల ఆరోగ్యం కొరకు ఎన్నో ఎల్ ఓ సి. లు మరియు సీ ఎం ఆర్ ఎఫ్. చెక్కులు ఇవ్వడం జరిగింది మరియు పేద ప్రజలకు 15 ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వడం జరీగింది.గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలన లో అంబర్పేట గ్రామం చాలు వెనుకబడి పోయింది . ఇక ముందు ముందు వేములవాడ శాసనసభలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తాం.

## మారుతి మందిరంను సందర్శించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ డిప్యూటీ కమిషనర్



**బోధన్, డిసెంబర్ 8 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని నర్సీ రోడ్డులోని మారుతి మందిరంను సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ తెలంగాణ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఇందూరు జిల్లా సహాయక కమిషనర్ విజయ రామారావు, పర్యవేక్షకురాలు కమల దేవాలయాన్ని సందర్శించారు. ఈ మేరకు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్, మారుతి మందిరం కార్యనిర్వాహణాధికారి నాయకం రాములు, భక్తులు పాల్గొన్నారు.


## అల్లిపూర్ గ్రామంలో జోరుగా ప్రచారం

రాయికల్ డిసెంబర్ 8(జనంసాక్షి):రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ పదవి ఛేజిక్కించుకునేందుకు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీలు బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అగ్రనేతలు బరిలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రెండో విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. అధికారమే లక్ష్యంగా అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ ఓటర్ల మనసు గెలుచుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.విద్యావంతులను గెలిపిస్తే, గ్రామం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..!

**బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ముస్త్యాల సర్పంచ్ అభ్యర్థి నడిపల్లి రాజేశ్వరరావు**



**మంథని, (జనంసాక్షి) :** అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని..మంత్రి శ్రీధర్ బాబు అండతో ముస్త్యాల గ్రామ రూపురేఖలు మారుస్తానని... బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రామగిరి మండలం ముస్త్యాల సర్పంచ్ అభ్యర్థి నడిపల్లి రాజేశ్వరరావు గ్రామ ఓటర్లను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆశీస్సులతో ముస్త్యాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అందరిని కలుపుకొని పోయి వాడ వాడకు, గడపగడపకు రాజేశ్వరరావు ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అన్ని కుల సంఘాల మద్దతు ను కూడగడుతూ రాజేశ్వరరావు ముందుకు సాగుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లను, మురికి కాలువల నిర్మాణాలను పూర్తి చేస్తానని తెలిపారు. అర్హులైన బీదలకు అందరికీ ఇందిరమ్మ గృహాలు మంత్రి శ్రీధర్ బాబుచే మంజూరు చేయిస్తానని స్పష్టం చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు అండతో కమాన్ పూర్ రూపు రేఖలు మారుస్తా..!

**కొబ్బరి తోట గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**కాంగ్రెస్ బలపరిచిన కమాన్‌పూర్ సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్**



**మంథని, (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు అండతో కమాన్ పూర్ గ్రామ రూపురేఖలు మారుస్తానని.. కొబ్బరి తోట గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కమాన్ పూర్ సర్పంచ్ అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ కమాన్ పూర్ గ్రామ ఓటర్లను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆశీస్సులతో కమాన్ పూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను అందరిని కలుపుకొని పోయి వాడ వాడకు, గడపగడపకు సత్యనారాయణ ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అన్ని కుల సంఘాల మద్దతు ను కూడగడుతూ రంగు సత్యనారాయణ గౌడ్ ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని.. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో గ్రామంలో మిగిలిపోయిన సిసి రోడ్లను, మురికి కాలువడ నిర్మాణాలను పూర్తి చేస్తానని తెలిపారు. అర్హులైన బీదలకు అందరికీ ఇందిరమ్మ గృహాలు మంత్రి శ్రీధర్ బాబుచే మంజూరు చేయిస్తానని, అసంపూర్తిగా ఉన్న శ్రీ ఆది వరహాస్వామి రోడ్డును పూర్తి చేయిస్తానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తానన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి శ్రీపాదరావు విగ్రహం వరకు డబల్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. లైబ్రరీకి పక్కా భవనం ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.



## సింగరేణి వార్షిక రక్షణ పక్షోత్సవాలు..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే. 1,3వ గనుల్లో సింగరేణి స్థాయి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు సోమవారం నిర్వహించారు.రక్షణ పక్షోత్సవాలకు ముఖ్యఅతిథులుగా తనిఖీ కన్వీనర్ జీఎం (హెచ్‌ఆర్‌డి) ఆర్.విజయప్రసాద్, యస్‌ఓటు జీఎం చంద్రశేఖర్,ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య హాజరై రక్షణ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముఖ్యఅతిథులు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం మర్చిపోకుండా గుర్తుచేయటానికి సమీక్షలాంటిదని, ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్షం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది.తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు జిడికే.1,3 గనుల్లో అండర్ గ్రౌండ్ డిస్ట్రిక్ట్‌కు వెళ్ళి పనితీరు, అక్కడ రక్షణకు సంబంధించి ఏ విధమైన జాగ్రత్త చర్యలను చేపట్టారో పరిశీలించారు.రక్షణపై ఎంత అవగాహన ఉందో తెలుసుకోవటానికి కార్మికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయిప్రసాద్, గని ఏజంట్ యల్.రమేష్, బి.రవీందర్, డిజియం డైరెక్టర్ ఓపి మెంబర్, యస్.శివశంకర్ డి.వై.యస్.ఇ. పర్చేజ్ డిపార్ట్మెంట్ కార్పొరేట్ శైలెంద్రకుమార్ యస్‌యస్‌ఓ జియం భూపాలపల్లి, జూనియర్ ఎస్‌ఓ ఎఎల్‌పీ యల్.రమేష్, ఏజంట్ మహేంద్రనాథ్, అడిషినల్ మేనేజర్ (ఆర్‌అండ్‌డీ) కార్పొరేట్ టి.పోశమల్లు,అడిషినల్ మేనేజర్ (ఈఎన్‌వీ) డాక్టర్ ఆదినారాయణ, గని మేనేజర్ సుధీర్, జక్కుల్‌వార్, పిట్ సెక్రటరి మానాల శ్రీనివాస్, యునియన్ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి.**

మల్లాపూర్ (జనంసాక్షి):మండలం లో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారుసోమవారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పి సి ఈ వో మాట్లాడుతూపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని,ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, ఎంపిడివో శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే పోలీస్ కవాతు



చిగురుమామిడి (జనంసాక్షి):గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసుల ఆధ్వర్యంలో గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నామని తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు చిన్నముల్కనూర్,రేకొండ గ్రామాల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బాలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కి మాతృవియోగం

హుజూరాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) :హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తల్లి పోలంపల్లి సమ్మక్క (75) వృద్ధాప్య అనారోగ్యంతో ఆదివారం అర్ధరాత్రి కన్నుమూశారు. సమ్మక్క మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పోలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పోలంపల్లి ఆదర్శన్‌రెడ్డిలను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. సోమవారం స్వగ్రామం చెల్పూర్‌లో సమ్మక్క అంత్యక్రియలు పూర్తయ్యాయి.



# ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు




**యైటింక్లయిన్ కాలని డిసెంబర్ 08 (జనంసాక్షి) :** పట్టణములో క్రిస్మస్ మాసం సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీ లో ఐజీసీసీ గ్రూప్ యూత్ క్రిస్మస్ వేడుకలను గ్రూప్ యూత్ సెక్రటరీ బి. సామ్యూల్ రాజ్ ఆధ్వర్యంలో స్థానిక సి.ఎస్.ఐ సెయింట్ జాన్స్ చర్చ్ ఆవరణంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజిసిసి గ్రూప్ చైర్మన్ రెవరెండ్ యు. సుధాకర్ హాజరై కేక్ కట్ చేసి దేవుని వాక్యపదేశం చేశారు. అనంతరం క్యాంపైర్ నిర్వహించి, పలు క్రైస్తవ కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్‌రేట్ చైర్మన్మ్ వాట్సన్, రెవరెండ్ దయాకర్, ప్రేసిబిటర్, కే. బ్యూలావాట్సన్, ఫాస్ట్రేట్ సెక్రటరీ పి.జాన్ సుందర్, ట్రెజరర్ డి. అబ్రహం, స్టీవార్డ్ డేవిడ్ రాజ్, జి శ్రీనివాస్, ఐ. రత్నకుమారి, సునీత దీపిక, పెద్దపల్లి జిల్లా గ్రూప్ యువతి, యువకులు పాల్గొన్నారు.

## స్కై స్కూల్ విద్యార్థి అఖిల్‌కు రాష్ట్ర స్థాయి బంగారు పతకం




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 8 (జనంసాక్షి)** వేములవాడ మున్సిపల్ పరిధి లోని సాయినగర్‌లో గల స్కై స్కూల్ విద్యార్థి వావిలాల అఖిల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విజయం సాధించాడు. ఏడో తరగతి చదువుతున్న అఖిల్ ఈ నెల 7 న జగిత్యాల జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుమిటీ (ఫైటింగ్) సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం అందుకున్నాడు. విద్యార్థి సాధించిన విజయాన్ని స్కై స్కూల్ కరస్పాండెంట్ ఆసరి మహేష్ అభినందించారు. క్రీడా ప్రతిభతో పాటు ధైర్యం, క్రమశిక్షణను అఖిల్ ప్రతిభావంతంగా ప్రదర్శించాడని ప్రశంసించారు. అవార్డు అందుకున్న అఖిల్‌ను పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యతోపాటు ఆత్మరక్షణ నైపుణ్యాల్లో రాణిస్తున్న అఖిల్ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడని యాజమాన్యం తెలిపింది. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జమున, ఉపాధ్యాయులు అర్చన, సూపర్వైజర్ రాము పాల్గొన్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

## పట్టించుకోని అధికారులు



**ముత్తారం డిసెంబర్ 08(జనంసాక్షి)**ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న విద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది గ్రామ పంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండటంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది. ఈ విషయంపై పలువురు అధికారుల ను ఎన్నిసార్లు సంప్రదించిన స్పందించకపోవడం శోచనీయం. గ్రామ పంచా యతీలో ప్రత్యేక లైన్‌లు ఏర్పాటు లేకపోవడం కారణమా విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తున్న..విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు ఉద్యోగ ధర్మంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్లక్ష్యాన్ని విడనాడి పట్టపగలు విద్యుత్ దీపాలు వెలగకుండా ఇప్పటికైనావిద్యుత్ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు కానీ ప్రతిరోజు పర్యవేక్షణచేయాలని కోరారు. లేనిఎడల చట్టరీత్యా చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## ప్రిసైడింగ్ అధికారులకు సెకండ్ ట్రైనింగ్ కార్యక్రమం



**రాయికల్ డిసెంబర్ 8(జనం సాక్షి):**రాయికల్ మండలంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ప్రిసైడింగ్ అధికారులకు (331) సెకండ్ ట్రైనింగ్ జిల్లా పరిషద్ హై స్కూల్, లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీఈఓ నరేష్, డిఇఓ రాము, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

# కన్వీనెన్స్ వెహికల్స్ డ్రైవర్ల స్కిల్డ్ జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి

## కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి) :** సింగరేణిలో పని చేస్తున్న కన్వీనెన్స్ వెహికల్స్ డ్రైవర్ల స్కిల్డ్ జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి అన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం రీజియన్ సింగరేణి సంస్థ అవసర నిమిత్తము కాంట్రాక్టు, యూనిట్ రేట్ ప్రకారం టెండర్లు పిలుస్తున్నారని, ఈ కన్వీనెన్స్ వెహికల్స్ టెండర్లలో డ్రైవర్ల స్కిల్డ్ జీఓ ప్రకారం వేతనాలు, సీఎంపీఎఫ్, బోనస్ ఇవ్వాలని ఉన్నప్పటికి కాంట్రాక్టర్ లేదా ఓనర్ ఎవరికి ఇవ్వకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ డ్రైవర్లతో వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. సీఎంపీఎఫ్ డబ్బులు రికవరి చేస్తున్నారు, కానీ ఇప్పటి వరకు కార్మికుని ఖాతాలో జమచేయడం లేదన్నారు. దీనితోపాటు జీఓ ప్రకారం వేతనాలుగానీ, బోనస్‌గానీ చెల్లించకుండా సుమారు 10,000/-రూ.ల నుండి 12,000/-వేల రూ.లు మాత్రమే ఇస్తున్నారని, దీనిపై కాంట్రాక్టర్లను ఓనర్లను అనేకసార్లు అడిగినప్పటికి వారి నుండి ఏలాంటి స్పందన లేదన్నారు. డ్రైవర్లకు రెండు జతల యూనిఫామ్, బూట్లు, టోఫీ ఇవ్వాలని, కార్మికులందరికి ప్రతి నెల 8వ తేదినాడు జీతాలు బ్యాంకు ద్వారా చెల్లించాలన్నారు. కుటుంబ సభ్యులందరికి హస్పిటల్ సౌకర్యం కల్పించాలని, ఆదివారం, పండుగ రోజు డ్యూటి చేస్తే డబుల్ మస్టర్ ఇవ్వాలని, 12 గంటల టెండర్లను రద్దు చేయాలని, లేకపోతే 12గంటల డ్యూటి చేస్తే ఆదనంగా నాలుగు గంటల వేతనం చెల్లించాలని, పాత వెహికల్ స్థానంలో కొత్త టెండర్ వెహికల్ వస్తే పాత డ్రైవర్లని కొనసాగించాలన్నారు. ఓనర్ మారినా డ్రైవర్లను మార్చకుండా పని భద్రత కల్పించాలని, ప్రతి కార్మికునికి నెలకు 4వ ఆదివారం వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, డ్రైవర్లకు చెల్లిస్తున్న ఔట్ స్టేషన్ డీఏ పెంచాలి. డ్రైవర్లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి. కోల్ ఇండియాలో ఇస్తున్న ప్రకారం హైపవర్ వేతనాలు ఇక్కడ కూడా అమలు చేయాలని, లేదంటే సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కే. రాజరత్నం, కె. సురేష్, శంకర్, ఎం.సదానందం, కే. రాజేష్, యు. శ్రీనివాస్, కె. లక్ష్మణ్, ఎస్. శ్రీనివాస్, ఎండీ. మోహినోద్దీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు అందించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



**డిసెంబర్ 08(జనంసాక్షి) :** జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుల స్మారకార్థం జిల్లా నాయకులు బెజ్జంకి దిలీప్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తన సొంత ఖర్చులతో గెలిచిన విజేతలకు ట్రోఫీలు, మెమొంటోలు జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా,జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ నాయకుల స్మారకర్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఇది మొదటిసారని ఈ సంస్కృతి భారతీయ జనతా పార్టీ లో మాత్రమే ఉంటుందని తెలిపారు ఈ,కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ సతీష్,అఖిల్,స్వర్గస్తులైన నాయకుల కుటుంబ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు

### రామగుండం ఏసీపీ మాడత రమేష్

**ముత్తారం డిసెంబర్08(జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టామని వర్ధన్నపేట ఏసిపి మాడత రమేష్ తెలిపారు. సోమవారం మండలంలోని శత్రాజ్ పల్లె గ్రామాన్ని ఎస్సై రవికుమార్ తో కలిసి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాడత రమేష్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని సూచించారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రజలు పోలీసులకు, ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు. ఎలాంటి గొడవలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై,పోలింగ్ సిబ్బందితోపాటు తదితరులు పాల్గొన్నారు.





వైన్ షాపులు పర్మిట్ రూంలు నిబంధనలు పాటించాలి

## ఎస్సై గణేష్ హెచ్చరిక

**ముస్తాబాద్ డిసెంబర్ 8 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలంలోని నూతన వైన్ షాపులు, పర్మిట్ రూములకు స్థానిక ఎస్సై గణేష్ హెచ్చరికలు జారీ చేశారు. రోడ్లపై వాహనాలు నిలిపితే వాహన యజమానిపై వైన్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం. రోడ్లపై వాహనాలు నిలిపి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కురిచేస్తే కేసు నమోదు చేస్తాం. అక్రమ పార్కింగ్ తాకి గొడవలు లేదా పరిసర ప్రాంతాల వైన్స్ చుట్టుపక్కల ఇండ్ల వారికి అసౌకర్యం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేష్ తెలిపారు. వైన్స్ షాపులు పర్మిట్ రూములు నిబంధనలు పాటించాలని హెచ్చరించారు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని అన్నారు

## అందరి చూపు గాంధీ వైపు




**ముస్తాబాద్ డిసెంబర్ 8 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని పద్మనాయక వెలమ సంఘము జిల్లా ఎన్ని కలు త్వరలో జరగనున్నాయి ఇట్టి ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామానికి చెందిన సురభి గాంధీ రావు పోటీలో వున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారం మమ్మరం చేసి అందరి మద్దతు కూడాగడుతున్నారుపద్మనాయకకుటుంబసభ్యులందరిని కలిసి తనకు మద్దతివ్వాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో పద్మనాయక సభ్యులు కల్వకుంట్ల గోపాలరావు, మండలంలో ఉన్నటువంటి ఎలుమ సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మీలో ఒక్కడిగా: మీ సేవకుడిగా ఏళ్ల బాల్ రెడ్డి మీ సేవకుడిగా ఉంటాను



**ముస్తాబాద్ డిసెంబర్ 8 (జనం సాక్షి)**మీలో ఒక్కడిగా వస్తున్న మీ సేవకుడిగా ఉంటాను అంటూ రైతు ముద్దుబిడ్డ కేకే మహేందర్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఏళ్ల బాల్ రెడ్డి భారీ మెజర్ తో గెలిపించి ముస్తా బాద్ పట్టణ అభివృద్ధికి సహకరించే విధంగా అందరూ ఓటేసి మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం 10 సంవత్సర పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి శూన్యం. దొరల గడియలకు మెరుగులు దిద్దుకున్నారు. తప్ప ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద కమిషన్లు దండుకున్నారు ప్రజల ధనాన్ని వారి జేబులు నింపుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు బంధువు, ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తాం ఇందులేని నిరుపేదలకు రెండో విడతలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావడానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత తీసుకుంటుంది వ్యవసాయ రంగానికి ముస్తాబాద్ రైతులకు చివరి ఆయకట్టు వరకు ఎగువమనేరను అందిస్తుంది. ముస్తాబాద్ లో ఉన్నటువంటి సమస్యలను పూర్తి బాధ్యత తీసుకుంటాం మరింత అభివృద్ధి అందిస్తాము నిరుద్యోగులకు ఉద్యోగాలు, కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల్లో మద్యం డబ్బులు ఎగజల్లడానికి వివిధ పార్టీల నాయకులు ముందుకు వస్తున్నారు. వారి మాటలు నమ్మొద్దు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏళ్ళ బాల్ రెడ్డి మీలో ఒకడు అందరివాడు ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించే అటువంటి నాయకునికి ఓటేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చిన కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఒరగంటి తిరుపతి, మట్ట రమణారెడ్డి, మాజీ ఎంపిటిసిలు కుక్కల దేవేందర్, గుండెలీ శ్రీనివాస్ గౌడ్, గజ్జల రాజు, మట్ట రాణి ముద్దం రాజు, దీటి నరసింహులు, అరుట్ల మహేష్, రంజాన్ నరేష్, మిరుదొడ్డి భాను, శీల ప్రశాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

## భవనాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగింత



**ఆర్మూర్, డిసెంబర్ 8 ( జనం సాక్షి) :**పట్టణంలోని పెర్కిట్ లో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. పట్టణంలోని పెర్కిట్ లో క్లాసిక్ ఫంక్షన్ హాల్ పక్కన ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని గ్రౌండ్ ఫ్లోర్ లో మూడు మడిగేలను నిర్మించారు. అంతేకాకుండా టీఎస్ బిపాస్ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భవనాన్ని పరిశీలించిన మున్సిపల్ అధికారులు గత 15 రోజుల కిందట నోటీసులు జారీ చేశారు. అధికారులు జారీ చేసిన నోటీసులను ఇంటి యజమాని బేఖాతరు చేయడంతో చర్యల నిమిత్తం ఎన్ ఫోర్స్ మెంట్ కు అప్పగించారు. ఎన్ ఫోర్స్ మెంట్ లోని ఐదు శాఖల అధికారులు కలిసి అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించి చర్యలు చేపట్టాల్సి ఉంది.

## పిట్లం పట్టణ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి శేఖర్



**పిట్లం డిసెంబర్ 08(జనం సాక్షి)**ఈ నెల 14 న జరిగే పంచాయతీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీ తో గెలిపించాలని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని కుమ్మరి శేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన ఓటర్ల తో మాట్లాడుతూ పిట్లం మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సహకారంతో మరియు మండలంలో ఉన్న అందరూ ప్రజా ప్రతినిధులు సహకారంతో భారీగా నిధులు తీసుకొని వచ్చి మండల కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని సీసీ రోడ్లు, వీధి దీపాలు, పబ్లిక్ టాయిలెట్స్, కోతుల బెడద, వైద్య సేవలు, చిన్న పెద్ద తేడా లేకుండా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో మా నాన్నగారు స్వర్గీయులు కుమ్మరి సాయిలు ఉప సర్పంచ్ పదవిలో కొనసాగారని తెలిపారు. మండల ప్రజలు తన కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని ఈసారి కూడా తనను ఆశీర్వదించాలని ఓటర్ల ను విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున పిట్లం మండలం పై ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక దృష్టి సరించారని ప్రతి ఒక్కరూ తనను ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి పిట్లం సేవకు పునరంకితమవుతా సర్పంచ్ అభ్యర్థి జంబిగ హనండ్లు



**పిట్లం డిసెంబర్ 08(జనం సాక్షి)**పిట్లం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జంబిగే హన్మండ్లు 15 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. గ్రామంలో త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం పై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను విన్న సర్పంచి అభ్యర్థిగా సర్పంచ్ గా అవకాశం ఇస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్న ప్రతాపరెడ్డి, అరికెల రెడ్డి, బుగుడాల నవీన్, తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

### బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్




**మెట్ పల్లి, డిసెంబర్ 8( జనం సాక్షి)**న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులలో ఉండి కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన ఆయన రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఇస్తున్న డెత్ బెనిఫిట్ ను రూ 10 లక్షల నుండి 20 లక్షలకు పెంపుదలకు కృషి చేస్తానని తెలిపా రు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, హెల్త్ కార్డు లేని వారికీ నూతన న్యాయ వాదులకు కొత్త కార్డు లు ఇచ్చుటకు,5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైదరాబాద్ లో తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 సిఆర్పిసి వలన న్యాయవాధులకు ఆర్థికంగా నష్టం ఉన్నందు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, జాయింట్ సెక్రటరీ గజేల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, సీనియర్ బద్దం తదితరులు ఉన్నారు

## గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగాలి




**రాయికల్ డిసెంబర్ 8(జనం సాక్షి ):**గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతి యుతంగా, స్వేచ్ఛ వాతవరణంలో సాగేందుకోసం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి రఘు చందర్, పర్యవేక్షణలో, సీఐ సుధాకర్, సూచనల మేరకు రాయికల్ ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో, జగిత్యాల రూరల్ ఎస్ ఐ ఉమాసాగర్, సారంగాపూర్ ఎస్ ఐ మరియు 50 మంది సిబ్బంది తో భూపతిపూర్, రామాజీపేట్ మరియు అల్లిపూర్ గ్రామంలోని ప్రధాన కూడళ్ళు మరియు పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా ( ఫ్లాగ్ మార్ష్) నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై సుధీర్ రావు మాట్లాడుతూ..“గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి. ఫోన్ చేయగలరని తెలిపారు. అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలను చీల్చిన ఎన్ హెచ్ 563

### రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు




**హుజురాబాద్, డిసెంబర్ 8 (జనం సాక్షి):**హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 563 బైపాస్ రోడ్డు వల్ల రాకపోకలు ఇబ్బందులుగా మారాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజున ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి పెద్ద పాపయ్యపల్లి పల్లి రైతులు నరేడ్ల రాజిరెడ్డి, మూగల రాజిరెడ్డి మాట్లాడుతూ... నూతనంగా నిర్మిస్తున్న కరీంనగర్ నుండి వరంగల్ వెళ్లే ఎన్ హెచ్ 563 హైవే రోడ్డు వల్ల హుజురాబాద్ నుండి కనుకులగిద్ద కు వెళ్లే దారిలో వెహికల్ అండర్ పాస్ ఇవ్వకుండానే హైవే రోడ్డు నిర్మిం చారు. దీనివల్ల రాకపోకలు ఇబ్బందులగా మారాయని, ఎస్టి కాలనీలో మరియు రావులపల్లి కు వెళ్లే దారిలో కూడా అండర్ పాస్ లు ఇవ్వకుండానే రోడ్డు నిర్మిస్తున్నారని అన్నారు. ఇది నిర్మించడం వల్ల గ్రామాలకు వెళ్లాలంటే 8 ఫీట్ల రోడ్డు పై ఎక్కి దిగాల్సి వస్తుంది. ఈ రోడ్డు నిర్మించిన తర్వాత పూర్తిగా రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఈ సమస్య గురించి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత వేడుకున్నా పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ నుండి ప్రాజెక్ట్ డైరెక్టర్ కి సూచనలు ఇప్పించిన పట్టించుకోలేదని, హైకోర్టులో కూడా కేసు వేసినప్పటికీ అధికారులకు కోర్టు ఆదేశించిన దానిని మార్పులు చేర్పులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య గురించి ప్రశ్నించగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు రైతుల పై అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఆవేదన ను ప్రభుత్వం స్వీకరించి గ్రామాల మధ్యలో ట్రాక్టర్ వెళ్లేటట్టుగా కనీసం 8 ఫీట్ల ఎత్తుతో వెహికల్ అండర్ పాస్ వే లు నిర్మించి నీరు నిలవకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రావుల సమ్మిరెడ్డి, గిసురు సమ్మిరెడ్డి, పున్నం చందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన



**ముత్తారం డిసెంబర్ 08 (జనంసాక్షి)** ముత్తారం మండలంలో ఎన్నికల కోడ్ సరిగా అమలు కావడం లేదు .స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి వారం ,పది రోజులు దాటిన ప్పటికీ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద రాజకీయ పార్టీ నాయకల ఫ్లెక్సీలు యథావిధిగా దర్శనమిస్తున్నాయి.ఎన్నికల కోడ్‌ను అమలు చేయాల్సిన సిబ్బందికి ఇవేమీ పట్టడంలేదు. నిబంధనల ప్రకారం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లో సంబంధిత అధికారులు గ్రామాల్లో రాజకీయ పరమైన ఫ్లెక్సీలను తొలగించాలి.అదే విధంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలి.అనుమతులు లేకుండా సభలు,సమావేశాలు ర్యాలీలు నిర్వహించకూడదు.అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదు. అయితే మండలంలోని ఫ్లెక్సీలు తొలగించి,విగ్రహాలకు ముసుగులు వేసినప్పటికీ ఇప్పలపల్లి గ్రామంలో ఫ్లెక్సీ తీయలేదు.సోమవారం నాడు గ్రామంలో నాయకులతో కూడిన నేతల ఫ్లెక్సీ దర్శనమిచ్చాయి.



## వేములవాడ గోశాల ఆవులకి ప్రశుగ్రాసం తరలింపు

ముస్తాబాద్ డిసెంబర్ 8 (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి చెందిన గోశాల ఆవుల సంరక్షణ కోసం మూడు ట్రాక్టర్ ల పాశుగ్రాసాన్ని పంపిణీ చేశారు. గోశాలలో ఉన్న ఆవులకు పోషకాహారంగా ఉపయోగపడే విధంగా మొత్తం మూడు ట్రాక్టర్‌ల పాశుగ్రాసంను అఖిల భారత రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కరాజు పరుశురాములు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక బాల్ నర్స్, మాచర్ల బాల్ నర్స్,ల ట్రాక్టర్ లలో తరలించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, అన్నమనేని సుధాకర్ రావు, అన్నమనేని నర్సింగరావు, విజీ నారాయణరావు, కారంగుల వెంకట్రావు, కట్ట బాపురావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను వేరు చూసి చూడకూడదు: ఎంపీడీవో



పెద్ద కొడప్గల్ డిసెంబర్ 08 (జనంసాక్షి): దివ్యాంగులను వేరు చేసి చూడకూడదని పెద్ద కొడప్గల్ ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ సూచించారు. సోమవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎంఆర్సీలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆట పోటీలకు సంబంధించిన బహుమతులు విజేతలకు అందజేశారు. దివ్యాంగులకు అన్ని రకాల సౌకర్యాలు అందేలా కుటుంబ సభ్యులు, సమాజం చూడాలన్నారు. భవిత సెంటర్‌లో ప్రతి సోమవారం, గురువారం నిర్వహించే ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కమల, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, ఉపాధ్యాయుల కిషోర్, ఐఈఆర్పీ అశోక్, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ బృందం విజయోత్సవ ర్యాలీ

### ఘన స్వాగతం పలికిన కార్మికులు

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి) :** మహారాష్ట్రంలోని నాగపూర్ మన్సోర్‌లో జరిగిన 54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల్లో ఓవరాల్ చాంపీయన్‌గా నిలిచిన రెస్క్యూ బృందం విజయోత్సవ ర్యాలీ నిర్వహించింది. సోమవారం రాత్రి ఆర్జీ-2 డివిజన్‌కు చేరుకున్న రెస్క్యూ బృందాలకు సింగరేణి అధికారులు, కార్మికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓవరాల్ చాంఫియన్ ట్రోఫితో రెస్క్యూ బృందాలతోపాటు అధికారులు, కార్మికులు సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరిండెండెంట్ రాజేందర్ రెడ్డి, రెస్క్యూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### రెండ విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**యైటింక్లయిన్ కాలని (పాలకుర్తి) (జనంసాక్షి) :** పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెండవ విడత పోలింగ్ జరిగే ,జూలపల్లి, ధర్మారం, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పాలకుర్తి మండలంలో ఏర్పాటుచేసిన రిక్రియేషన్ క్లబ్ సందర్శించారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 9న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రజలు తీసుకుని రావాలని, రెండ విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 9న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో లు, ఎం.పి. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోసంతతిని కాపాడడం అందరి కర్తవ్యం

- **గోవులను కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే**
- **కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్**



హుజురాబాద్, డిసెంబర్ 8 (జనంసాక్షి) :గోమాతలో సమస్త విశ్వాన్ని, మానవాళి ఆరోగ్యాన్ని, ప్రకృతిని, భూమిని, పర్యావరణాన్ని కాపాడే శక్తి ఉందని, అలాంటి గోసంతతిని కాపాడుకోవడం అందరి కర్తవ్యమని కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ అన్నారు. సోమవారం కాశెట్టి కుమార్ మాట్లాడుతూ...మన భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే అన్ని సమస్యలకు ప్రధాన కారణమని అన్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశం ఉందని అన్నారు. నగరాలు, పట్టణాల్లోకే కాదు. .గ్రామాల్లోకి కూడా పాల ప్యాకెట్లు, పాల పౌడర్ డబ్బాలు, ప్యాకేజ్డ్ మిల్క్ ప్రొడక్ట్స్ (పాల ఉత్పత్తులు) వచ్చేసినయ్ నూటికి 90 శాతం మంది వాటిపైనే ఆధారపడి జీవించే పరిస్థితిలోకి వచ్చేసినం. లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు తినే తిండి, తాగే నీళ్ల వరకు అన్నీ కలుషితం అయిపోయినయ్. కడుపులో పిండాన్ని కూడా మనం తినే తిండితో కలుషితం చేస్తున్నం. బయట ప్రపంచంలోకి అడుగు పెట్టింది మొదలు జీవితాంతం రకరకాల టీకాలు, ఇంజక్షన్లు, మందులు, టెస్టతోనే గడిపే పరిస్థితి వచ్చింది. దీనికి కారణం మన భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, మన జీవన విధానాన్ని మర్చిపోయి విదేశీ సంస్కృతికి, జీవన విధానానికి అలవాటు పడటమే ప్రధాన కారణం. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మన భవిష్యత్ తరాల మనుగడే ప్రమాదంలోకి వెళ్లే అవకాశముంది. ఈ పద్ధతి మారాలంటే భారతీయ మూలాలపై నేటి తరానికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాశెట్టి కుమార్ అన్నారు. తల్లి తరువాత అంతటి గొప్ప స్థానం ఆవుకు ఇస్తాం. అందుకే గోమాత అని పిలుచుకుంటాం. మన%శీ% పండించే పంటలకు, తిండికి, శక్తికి గోమాత ప్రధాన కేంద్ర బిందువు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడే జీవి ఏదైనా ఉందంటే అది గోమాత మాత్రమే..ఎందుకంటే గోమయం, గోమూత్రం, పాలు, పెరుగు, నెయ్యి సహా గోవు నుంచి వచ్చే ప్రతీ ఉత్పత్తి పర్యావరణానికి అత్యంత అనుకూలమైనదే. మనం, మన పిల్లలు బాగుండాలంటే గోవులను కాపాడుకోవాలని కౌ

## కామధేనువుగా మారిన కూకట్‌పల్లి

### అభివృద్ధిలో మాత్రం వెనకపడేశారు: కవిత

**హైదరాబాద్,డిసెంబర్8(జనంసాక్షి):** హైదరాబాద్‌కు కూకట్‌పల్లి కొందరికి కామధేనువుగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సోమవారం కూకట్‌పల్లిలో పర్యటించిన కవిత... వై జంక్షన్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా పర్యటనలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ పర్యటన సాగుతోందన్నారు. ఇక్కడ 2 వేల కోట్ల రూపాయల విలువైన భూములను ప్రభుత్వం అమ్మిందని... కానీ కూకట్‌పల్లి నియోజకవర్గం కోసం కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.గ్లోబల్ రైజింగ్ సమ్మిట్ అని గొప్పగా పెడుతున్నారని.. కానీ కూకట్‌పల్లిలో కనీస వసతులు లేవన్నారు. ఇక్కడ ఒక్క స్టేడియం కూడా లేదని విమర్శించారు. అసలు హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఉందన్నారు. కూకట్‌పల్లి అంటే ఒక మిని ఇండియా మాదిరిగా ఉందన్నారు. కానీ ఇక్కడ పేదవాళ్లు రెంట్‌కు ఇళ్లు తీసుకునే పరిస్థితి కూడా లేదని చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతున్నారని.. ఓట్లు లేనప్పుడు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవటం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పాలక పక్షం పట్టించుకోవటం లేదని.. ప్రతిపక్షం అడగటం లేదన్నారు. అందుకే జాగృతి బాధ్యతను భుజాన వేసుకొని ప్రశ్నిస్తోందని తెలిపారు. కూకట్‌పల్లిలో భూములు అమ్మడే కాదు.. ఇక్కడ అభివృద్ధిపై కాంగ్రెస్ శ్రద్ధ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో విస్తృత ప్రచారం

### సర్పంచ్ అభ్యర్థి నవాబ్ సుదర్శన్ గౌడ్

పిట్లం డిసెంబర్ 08(జనంసాక్షి):సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత హామీలు నెరవేర్చకపోతే పదవికి రాజీనామా చేస్తా సర్పంచ్ అభ్యర్థి నవాబ్ సుదర్శన్ గౌడ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పదవీకాలం సగం అంటే రెండున్నర సంవత్సరాలు పూర్తయ్యేలోగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే, ఎలాంటి పదవి మోహం లేకుండా నేను స్వయంగా సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ రాసి ప్రకటించారు. తమ మాట, తమ హామీల పరిరక్షణ పట్ల ప్రజల ముందే ప్రమాణం చేస్తున్నానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం పారదర్శక పాలన, మౌలిక వసతుల మెరుగుదల, పంచాయతీ పనుల్లో ప్రజా భాగస్వామ్యం పెంపు వంటి అంశాలను ప్రాధాన్యాలుగా తీసుకొని ముందుకు సాగనున్నట్లు తెలిపారు. గ్రామ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని నమ్మకమిస్తున్న నవాబ్ సుదర్శన్ గౌడ్ తెలిపారు. పిట్లం గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో దివ్యాంగులకు క్రీడల పోటీలు




**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి) :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియాలో దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహించారు. సోమవారం సిఈఆర్ క్లబ్ లో దివ్యాంగ బాల బాలికలకు సింగరేణి సంస్థ వర్క్, పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ఆట్టహాసంగా జరిగియి. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఎస్ఒటుజియం మాలోత్ రాముడు హాజరై మాట్లాడుతూ దివ్యాంగులకు ఉల్లాసం, ఉత్సాహం, ఆత్మస్థైర్యం కలిపించి నైపుణ్యం వెలికి తీరడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆనంతరం సేవా అధ్యక్షురాలు వనజావెంకటయ్య మాట్లాడుతూ దివ్యాంగులు అందరు ఐకమత్యంగా, ఆనందంగా పాల్గోనాలని, గెలిచినా, ఓడినా అందరు సమానమేనన్నారు. ఉత్సాహంగా పాల్గోన్న దివ్యాంగులందరికి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియూసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవిందర్, అధికార ప్రతినిధి అరవింద్ రావు, డివైపియం వేణుగోపాల్, మనోచైతన్య నిర్వాహకులు కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీని తనిఖీ చేసిన వైద్య బృందం

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 08 (జనంసాక్షి) : 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకుని సెక్టార్-3 డిస్పెన్సరీని వైద్య బృందం తనిఖీ నిర్వహించారు. సోమవారం ఈ పక్షోత్సవాలకు ముఖ్య అతిథిగా ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య హాజరై ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్య బృందంతో కలిసి హాస్పిటల్ ఆవరణలోని ఔట్ పేషంట్, క్యాజువాలిటీ తదితర వాటిని పరిశీలించి మాట్లాడారు. అనారోగ్యం బారీన పడితే మెరుగైన ఫలితాలు రావు, అందుకని వారు ఆరోగ్యం పాలుకాకుండా స్వస్థల చేకూర్చేలా వైద్యం అందించే బాధ్యత వైద్య సిబ్బందిదేనని తెలిపారు. ఉత్తమ సేవలందించిన సిబ్బందికి బహుమతులందించారు. ఈ తనిఖీల్లో డాక్టర్ రమేష్‌బాబు, డీవైసీఎం డా॥ హరిశంకర్‌రావు, డీవైజీఎం (ఐటీ) డా॥ శేషగిరిరావు, డా॥ మహిపాల్, డా॥ అంబికా, ఎస్ఓటుజీఎం రాముడు, రక్షణాధికారి సంతోష్ కుమార్,డా॥ రామలక్ష్మీ, సాహితి, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.